పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



గౌతంనగర్: హిల్‌టాప్ కాలనీలో పోచమ్మ ఆలయం నిర్మాణానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ బీ–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, జీఎస్‌వీ సతీష్‌కుమార్, రాంచందర్, నాగరాజు, సంతోష్‌రాందాస్, ప్రవీణ్, సంపత్‌గౌడ్, వినోద్‌యాదవ్, బాలరాజుయాదవ్, ప్రసాద్‌యాదవ్, ప్రవీణ్, స్వీటి, సుమలత, పుష్పలత, కనకలక్ష్మీ, విజయలక్ష్మీ, కరుణాకర్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, అంజయ్య, లక్ష్మీ, రాము తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి



మేడిపల్లి: డివిజన్ పరిధిలో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను శుక్రవారం 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులను పర్యవేక్షిస్తూ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అనేక పనులు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని 40ఫీట్ల రోడ్డులో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించి నాణ్యత పాటించాలని అన్నారు. నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కార్పొరేటర్ వెంట పలువురు కాలనీవాసులు ఉన్నారు.

కేదారేశ్వరరావు సేవలు ప్రశంసనీయం

– సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షుడు కపర్తీశ్వర్‌రావు



రామంతాపూర్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కేదారేశ్వరరావు జ్ఞానేశ్వరి దంపతుల స్వర్ణోత్సవ వివాహ వేడుకలు శుక్రవారం స్థానిక సీనియర్ సిటిజన్ భవనంలో ఘనంగా నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు సత్తి రాజు, కపర్తీశ్వర్‌రావు మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో కూడా జిల్లాకు చెందిన ప్రభుత్వ పెన్షనర్లకు కేదారేశ్వరరావు యువకుడిలా సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ కార్యవర్గ సభ్యులు కలశం సురేందర్ పటేల్, జైరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూబీ నిర్మాణానికి చొరవ చూపాలి



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మల్కాజిగిరి: వాజుపేయినగర్ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి చొరవ చూపాలని కోరుతూ నగరానికి వచ్చిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషికి బీజేపీ నాయకులు ఆర్‌కే శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాసరెడ్డి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా ప్రాజెక్ట్ పెండింగ్‌లో ఉందని, వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చామన్నారు. ఆర్‌యూబీ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారన్నారు.

దరఖాస్తు చేసుకునేందుకు నేడే ఆఖరు

ఉప్పల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులకు గడువు శనివారంతో ముగియనుంది. దరఖాస్తుదారుల నుంచి వచ్చే డిమాండ్ ఆధారంగా మరో రెండు రోజులు పొడగిస్తారా లేక శనివారంతోనే ముగుస్తోందని ఇప్పటికే అధికారులు చెప్పారు.

నేటి వరకు ప్రజాపాలన దరఖాస్తులు 39,004

ఉప్పల్ సర్కిల్ పరిధిలో శుక్రవారం వరకు ప్రజాపాలన దరఖాస్తులు 39,004 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. వీటితో పాటు ఇతర దరఖాస్తులు 12,294 దరఖాస్తులను స్వీకరించినట్లు చెప్పారు. శుక్రవారం వరకు 44,142 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయన్నారు. శుక్రవారం అన్ని ప్రజాపాలన కేంద్రాలు కిటకిటలాడాయి. శనివారం ఆఖరి రోజు కావడంతో అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేందుకు వస్తారని అధికారులు అంటున్నారు.

నేటి నుంచి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ షురూ

ఇప్పటి వరకు వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులను ఎలాంటి జాప్యం చేయకుండా శనివారం నుంచి ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ శనివారం నుంచి ముగుస్తుండటంతో ఆన్‌లైన్ ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

అల్వాల్ డీసీ బదిలీ

అల్వాల్: జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లాపూర్‌కు బదిలీ అయినట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో సంతోష్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి.నర్సింహ అల్వాల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

బీఆర్‌ఎస్ యువ నాయకుడి మృతి





ధనుంజయ్(ఫైల్)

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు భువనగిరి ధనుంజయ్‌గౌడ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురైన ధనుంజయ్ ఊపిరితిత్తుల సమస్య బారినపడ్డట్లు వైద్యులు గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బొంతు రాంమోహన్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు.



చీర్యాల రెవెన్యూ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ..



అక్రమ నిర్మాణాలు నేలమట్టం

ప్రభుత్వ స్థలాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలు

- దాదాపు 47 అక్రమ నిర్మాణాల కూల్చివేత
- పోలీసు బందోబస్తు మధ్య కొనసాగిన వైనం
- ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకోం..
- త్వరలో మరికొన్ని ప్రాంతాల్లో కూల్చివేస్తాం..
- కీసర తహసీల్దార్ అశోక్‌కుమార్ హెచ్చరిక
- రియల్టర్లు మోసం చేశారంటున్న బాధితులు
- వారిపై చర్యలు తీసుకోవాలంటూ వేడుకోలు



నాగారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ..

కీసర: ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని కీసర తహసీల్దార్ అశోక్‌కుమార్ హెచ్చరించారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్–84లోని ప్రభుత్వ స్థలంలో వెలసిన 15, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కుందన్‌పల్లి సర్వే నెంబర్–152, 153లోని ప్రభుత్వ స్థలంలో వెలసిన 17 అక్రమ నిర్మాణాలతో పాటు కీసర మండలంలోని చీర్యాల గ్రామంలోని సర్వే నంబర్ 224లో వెలసిన 15 అక్రమ నిర్మాణాలను శుక్రవారం జేసీబీల సహాయంతో పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. అక్రమ నిర్మాణాలను గతంలోనే గుర్తించిన అధికారులు శుక్రవారం తెల్లవారుజాము నుంచే అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, అసైన్డ్ స్థలాల్లో ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల విధుల్లో అధికారులు ఉండటంతో అక్రమార్కులు అసైన్డ్ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు చెప్పారు. మరికొన్ని ప్రభుత్వ స్థలాల్లోనూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని, త్వరలో వాటిని కూడా కూల్చివేస్తామని అధికారులు చెప్పారు. ఆర్ఐ కిషోర్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రియల్టర్లు మోసం చేశారు..

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్–84లోని ప్రభుత్వ స్థలంలో కొంతమంది రియల్టర్లు తమను మోసం చేసి ప్లాట్లు విక్రయించారని, పైసాపైసా కూడగట్టి ప్లాట్లు కొనుగోలు చేసుకున్నామని, ఇటీవల కాలంలో ఇంటి నిర్మాణాలకు ఒక్కో ఇంటి నుంచి రూ.2 నుంచి రూ.3 లక్షలు వసూలు చేశారని, సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితులు వాపోయారు.

సీతారామచంద్ర స్వామి కల్యాణానికి ఆహ్వానం

మల్లాపూర్: ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి విద్యా సంస్థల చైర్మన్ మల్కా కొమరయ్య ఆధ్వర్యంలో శ్రీతిదండి చిన జీయర్ స్వామి ప్రత్యేక పర్యవేక్షణలో శనివారం సాయంత్రం 4 గంటలకు జరిగే సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవానికి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏలైట్ ఇన్ఫో టెక్నాలజీస్ సంస్థ డైరెక్టర్ గోనే శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

రేపు ముగ్గుల పోటీలు

కుషాయిగూడ: సంక్రాంతి సందర్భంగా మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, వెంకటేశ్వరనగర్‌లోని శ్రీషిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు అధ్యక్షుడు నాదం శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల మహిళలు, యువతులు శనివారం సాయంత్రం 4:30 గంటలలోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

అల్వాల్ ఇన్‌స్పెక్టర్‌గా రాహుల్‌దేవ్



అల్వాల్: అల్వాల్ పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా శుక్రవారం రాహుల్‌దేవ్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

ఆన్‌లైన్ నమోదుపై ఆపరేటర్లకు శిక్షణ



మేడిపల్లి: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు కోసం కంప్యూటర్ ఆపరేటర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ, బోడుప్పల్, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు చెందిన కంప్యూటర్ ఆపరేటర్లకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మేడిపల్లి ఎస్వీఎం గ్రాండ్ హోటల్‌లో శుక్రవారం ఒకరోజు శిక్షణ ఇచ్చారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఈడీఎం భానుప్రకాశ్ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగింది. పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కమినర్లు ఇస్లావత్ నమ్యా నాయక్, వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్లు జ్యోతిరెడ్డి, నాగేంద్రబాబుతో పాటు ఆయా మున్సిపాలిటీలకు చెందిన సుమారు 200 మంది కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు, సవరణకు సహకరించండి



సర్కిల్ కార్యాలయంలో సమావేశం

మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గంలో నిర్వహించే ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమం, సవరింపులకు సహకరించాలని ఓటరు నమోదు అధికారి, మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు రాజకీయ పార్టీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికీ నమోదు చేసుకోకపోతే ఓటరుగా నమోదు చేసుకోవాలని చొరవ చూపాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై ఓటర్లను చైతన్యం చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ జి.కృష్ణ, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సెంటర్‌లో దరఖాస్తును పరిశీలిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం బీజేఆర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులను సెంటర్లలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తోందని, రేషన్‌కార్డులను కూడా అందిస్తామన్నారు. కార్యక్రమంలో జీఎస్వీ సతీష్‌కుమార్, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు



స్పీకర్‌తో దశమంత్‌రెడ్డి

అల్వాల్: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను శుక్రవారం అల్వాల్‌కు చెందిన రైతు సేవా సమితి కో–ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు తోట దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



యుగేందర్

స్పీకర్‌ను కలిసిన యుగేందర్

మల్లాపూర్: దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్ద యుగేందర్ శుక్రవారం శాసనసభాపతి ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శేఖర్ తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



మల్కాజిగిరి: జన్యా ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం మల్కాజిగిరి బాలుర పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించామని ప్రధానోపాధ్యాయుడు వీరేశం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి, రఘు బహుమతులను అందజేశారు.

శుభాకాంక్షలు



మేడిపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బంజారాహిల్స్‌లోని భారతి సిమెంట్ ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డిని మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, టి.శంకర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పరామర్శ



రామంతాపూర్: ఇందిరానగర్‌కు చెందిన గంగపుత్ర సంఘం నేత, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుడిమల్ల భాస్కర్ తల్లి భారతమ్మ(65) అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి భారతమ్మ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించి భాస్కర్‌ను పరామర్శించారు.

ప్రభుత్వ భూములు కాపాడాలంటూ వినతి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 63/28 నుంచి 63/39లో గల ప్రభుత్వ భూములను కాపాడాలంటూ సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ శుక్రవారం ఆర్ఐ సునీతకు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో 22 ఎకరాలు ప్రభుత్వ భూమిగా గతంలో గుర్తించారని, అందులో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. అధికారులు వెంటనే స్పందించి భూకబ్జా దారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన వినతి పత్రంలో కోరారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బీకేఎంయూ మండల అధ్యక్షుడు భూతం ఐలయ్య, నాయకులు ఇస్తారి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

బఫర్ జోన్‌లో బహుళ అంతస్తులు ఆపాలంటూ వినతి

చెంగిచర్ల చింతల చెరువు కింద బఫర్‌జోన్‌లో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను ఆపాలంటూ బోడుప్పల్ కమిషనర్‌కు శుక్రవారం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు కుర్రి శివశంకర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం చెంగిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు బఫర్‌జోన్‌లో అనుమతులు తీసుకుని బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని అన్నారు. అంతేగాకుండా రెండున్నర ఎకరాల బఫర్ జోన్ కబ్జాకు గురైందని, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి సర్వే నిర్వహించి చెరువు కింద ఉన్న బఫర్ జోన్‌కు హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాలను తొలగించాలని కోరారు. చర్యలు తీసుకోకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు మేకల యాదగిరి, పురుషోత్తం రెడ్డి, నరేందర్ తదితరులున్నారు.

సీనియర్ సిటిజన్స్ కేలండర్ ఆవిష్కరణ



నాచారంలో సీనియర్ సిటిజన్స్ కేలండర్ ఆవిష్కరిస్తూ..

మల్లాపూర్: నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరం కేలండర్‌ను శుక్రవారం సాయంత్రం శ్రీవెంకటేశ్వర భక్త సమాజ్ భవన్‌లో సామాజికవేత్త రాగిరి మోహన్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కేలండర్ ఆవిష్కరణ

రామంతాపూర్: ఇందిరానగర్‌లోని పద్మశాలి సంఘం భవనంలో ఆ సంఘం కేలండర్‌ను శుక్రవారం మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు, పద్మశాలి సంఘం సభ్యులు సత్యనారాయణ, నర్సయ్య, సుదర్శన్, రవి, వెంకన్న, ఆలే రమేష్, మురళి, శేఖర్, భిక్షమయ్య, వీరేశం, వేణు తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం కేలండర్ ఆవిష్కరిస్తూ..